www.dainamicnews.com
శుభోదయ డైనమిక్
ప్రజల కోసం - ప్రగతి కోసం
dianamicnews Tv
dianamicnews.epaper.com

విలేకరులు కావలెను
తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న డైనమిక్ దినపత్రికలో అన్ని మండలాల వారీగా విలేకరులు కావలెను.
డైనమిక్
CELL : 96523 03089

తెలంగాణా- ఎపి | సంపుటి : 1 | సంచిక : 176 | పేజీలు : 4 | ఎడిటర్ : పర్వతం పరమేష్ | శనివారం 31 అక్టోబర్ 2026 | వెల : 4/-

ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదం విషాదాంతం.. ఆరుగురి మృతి

ఉత్తరాఖండ్‌లో శుక్రవారం ఘోర హెలికాప్టర్ ప్రమాదం చోటుచేసుకోవడం తెలిసిందే. ఈ దుర్ఘటన విషాదాంతంగా ముగిసింది. బద్రీనాథ్ నుంచి సహస్త్రధార వెళుతున్న ఓ ప్రైవేట్ హెలికాప్టర్ జోషిమఠ్ సమీపంలోని చాయ్ గ్రామ సమీపంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పైలట్‌తో సహా హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఐదుగురు యాత్రికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద వార్త అందిన వెంటనే ఉత్తరాఖండ్ పోలీస్, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం ఆర్మీ బృందాలు సంయుక్తంగా రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, మృతుల్లో హెలికాప్టర్ పైలట్ కెప్టెన్ హిమాన్షు సభర్వాల్ (ఢిల్లీ) కాగా, ప్రయాణికులను ప్రతాప, అరుణ్, శంకర్ గౌడ, సుధీర్ కె, హెచ్.ఎస్. నటరాజాగా గుర్తించారు. వీరంతా కర్ణాటకకు చెందినవారని పోలీసులు తెలిపారు. ప్రమాద స్థలం నుంచి ఆరుగురి మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు ధ్రువీకరించారు. మృతదేహాలను రోడ్డు మార్గం ఉన్న ప్రాంతానికి తరలించే పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

రెండు నిమిషాల్లోనే తెగిన సంబంధాలు

చమోలీ ఎస్పీ సుర్జీత్ సింగ్ పన్వార్ వెల్లడించిన వివరాల ప్రకారం, "ట్రాన్స్ భారత్ ఏవియేషన్" సంస్థకు చెందిన ఈ హెలికాప్టర్ మధ్యాహ్నం 1.12 గంటలకు బద్రీనాథ్ సివిల్ హెలిప్యాడ్ నుంచి బయలుదేరింది. కేవలం రెండు నిమిషాల వ్యవధిలోనే, మధ్యాహ్నం 1.14 గంటల సమయంలో జోషిమఠ్ సమీపంలో హెలికాప్టర్‌తో సంబంధాలు తెగిపోయాయి. హెలికాప్టర్ గాల్లో ఉండగానే అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లడం చూశామని సమీప ప్రాంతాల్లోని స్థానికులు తెలిపారని ఆయన వివరించారు. ఉత్తరాఖండ్ సివిల్ ఏవియేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఖజణా) కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. హెలికాప్టర్‌తో కమ్యూనికేషన్ తెగిపోవడంతో పాటు, ట్రాకింగ్ సిస్టమ్ నుంచి కూడా అది అదృశ్యమైనట్లు తెలిపింది.

సంస్థ సేవలు నిలిపివేత

ఈ దుర్ఘటన నేపథ్యంలో, ముందుజాగ్రత్త చర్యగా ట్రాన్స్ భారత్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన అన్ని హెలికాప్టర్ల సేవలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు యూసీడీఏ ప్రకటించింది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న హెలికాప్టర్ ప్రమాదాలపై ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత హరీశ్ రావత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఇది చాలా బాధాకరమైన విషయం. రాష్ట్రంలో హెలికాప్టర్ సేవలను సురక్షితంగా మార్చాల్సిన అవసరం ఉంది. వరుసగా ఇలాంటి సంఘటనలు జరగడం ఆందోళన కలిగిస్తోంది. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, తగిన మార్పులు చేయాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

49.6 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి

యూపీ నుంచి బెంగాల్ వరకు పేదరికంభారతదేశంలో తీవ్ర పేదరికం 12 ఏళ్ల కాలంలో అత్యంత వేగంగా క్షీణించిందని వరల్డ్ బ్యాంక్ తన తాజా నివేదికలో వెల్లడించింది. 2011 సంవత్సరంలో ఏకంగా దేశ జనాభాలో 27.1 శాతంగా ఉన్న తీవ్ర పేదరికం రేటు, 2023 నాటికి 2.6 శాతానికి పడిపోయిందని స్పష్టం చేసింది. ఈ కాలంలో భారతదేశం సుమారు 496 మిలియన్ల మంది ప్రజలను (49.6 కోట్లు) విజయవంతంగా పేదరికం నుంచి బయటపడేసిందని ప్రపంచ బ్యాంక్ తెలిపింది. 'ఇండియా పావర్టీ అండ్ ఈక్విటీ బ్రీఫ్: అక్టోబర్ 2026' పేరిట విడుదలైన ఈ రిపోర్ట్ ప్రకారం- ఈ పేదరికం అంచనాలను 2021 కొనుగోలు-శక్తి- సమతుల్యత (ప్రా- పర్చేజింగ్, పవర్, పారిటీ) ఆధారంగా లెక్కించారు. వరల్డ్ బ్యాంక్ ఈ నివేదికలో పేదరికాన్ని అంచనా వేయడానికి రోజుకు 4.20 డాలర్ల ఆదాయాన్ని దిగువ మధ్య ఆదాయ దేశాల పేదరిక పరిమితిగా, రోజుకు 3 అమెరికన్ డాలర్లను తీవ్ర పేదరిక ప్రమాణంగా తీసుకొని ఈ గణాంకాలను వెల్లడించింది.

2011-2023 మధ్య కాలంలో రోజుకు 4.20 డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్న జనాభా వాటా 57.7 శాతం నుంచి 16.1 శాతానికి తగ్గింది. ఈ మార్పుతో సుమారు 49.6 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడినట్లు ప్రపంచ బ్యాంక్ నివేదిక పేర్కొంది. అదే సమయంలో రోజుకు 3 డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవించే తీవ్ర పేదరికం రేటు- 27.1 శాతం నుంచి 2.6 శాతానికి పడిపోయింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా పేదరికాన్ని తగ్గించిన దేశాల్లో భారత్ కూడా ఒకటని వరల్డ్ బ్యాంక్ అభిప్రాయపడింది. గత దశాబ్ద కాలంలో భారత్- పేదరికాన్ని తగ్గించడంలో అద్భుతమైన పురోగతిని సాధించిందని పేర్కొంది. పేదరికం తగ్గినా ఆదాయ అసమానతలు మాత్రం కొనసాగుతున్నట్లు ప్రపంచ బ్యాంకు తెలిపింది. ఇక్కడ ఎక్కువగా సంపాదించే వారు, తక్కువగా సంపాదించే వారి ఆదాయం మధ్య భారీ వ్యత్యాసం ఉందని స్పష్టం చేసింది.

పేదరికం తగ్గడానికి కారణాలివే!

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ వరల్డ్ బ్యాంక్ రిపోర్ట్‌పై ఎక్స్ వేదికగా స్పందించారు. భారతదేశంలో పేదరికం తగ్గడానికి కారణాల్ని కూడా వరల్డ్ బ్యాంక్ ప్రస్తావించినట్లు ఆమె తెలిపారు. వినియోగ వ్యయం పెరగడం, మెరుగైన ఉపాధి అవకాశాలు ముఖ్యంగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు పెరగడం, ఆహార సబ్సిడీలతో పాటు ఇతర సామాజిక సంక్షేమ పథకాలు విస్తరించడం వంటివి పేదరికం తగ్గడానికి దోహదపడ్డాయని ప్రపంచ బ్యాంక్ గుర్తించినట్లు వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం చేపట్టిన విధానపరమైన నిర్ణయాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కారణంగానే ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని, తీర్పును గెల్చుకుంటోందని ఆమె అన్నారు. ఉపాధి అవకాశాల్ని మరింత పెంచడం, కుటుంబ ఆదాయాల్ని బలోపేతం చేయడం, ప్రజా సేవల పంపిణీ ద్వారా పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పుకొచ్చారు. రాబోయే సంవత్సరాల్లోనూ భారతదేశంలో పేదరికం తగ్గే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. రోజుకు 4.20 డాలర్ల ఆదాయ పరిమితి ప్రకారం 2026లో పేదరికం రేటు 14.2 శాతం నుంచి, 2028 నాటికి 12.1 శాతానికి తగ్గొచ్చని పేర్కొంది. అయితే ఇది ప్రస్తుత పరిస్థితుల ఆధారంగా రూపొందించిన ప్రాథమిక అంచనాలేనని, ఉపాధి, ఆర్థిక గణాంకాల్లో మార్పులు వచ్చినప్పుడు దానికి అనుగుణంగా ఇది మారొచ్చని తెలిపింది.

గ్రామీణ ప్రాంతాల్లో పురోగతి అయినా!

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కుటుంబాల జీవన ప్రమాణాలు ఇటీవలి కాలంలో మెరుగుపడ్డాయని ప్రపంచ బ్యాంక్ నివేదికలో పేర్కొంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం వేగంగా తగ్గడంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందని స్పష్టం చేసింది. అయితే ఇప్పటికీ పేద కుటుంబాల్లో ఎక్కువ భాగం గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నారని నివేదిక తెలిపింది. ప్రధానంగా అక్కడ ఉత్పాదకత తక్కువగా ఉండటం, వ్యవసాయం కాకుండా ఇతర మెరుగైన ఉద్యోగాలు అందుబాటులో లేకపోవడం ప్రధాన సమస్యలు అని వివరించింది. దేశంలో పేద జనాభాలో దాదాపు 57 శాతం మంది ఉత్తర్ ప్రదేశ్ నుంచి బెంగాల్ వరకు విస్తరించిన రాష్ట్రాల్లోనే ఉన్నారని రిపోర్ట్ తెలిపింది. దేశవ్యాప్తంగా పేదరికాన్ని మరింత తగ్గించాలంటే ఈ రాష్ట్రాల్లో ఉపాధి అవకాశాల్ని మరింత పెంచడం కీలకం అని సూచించింది.

వేగంగా హైస్పీడ్ కారిడార్లు

-మొదటిపేజీ తరువాయి

కొన్ని మార్పులను సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. కేంద్రం అలైన్‌మెంట్‌ను ఆమోదించిన వెంటనే భూసేకరణ ప్రారంభిస్తామని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

కొత్త రైలు మార్గాలకు మంజూరు కోరుతూ..

వికారాబాద్--కృష్ణా కొత్త రైల్వే లైన్‌కు వెంటనే అనుమతులు మంజూరు చేయాలని రేవంత్‌రెడ్డి కోరారు. వికారాబాద్ జిల్లా టేకల్‌కోడ్ పరిసరాల్లో భారీ సున్నపురాయి నిక్షేపాలు ఉన్నాయని, ఈ ప్రాంతాన్ని సిమెంట్, టెక్స్‌టైల్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని వివరించారు. అలాగే రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) చుట్టూ రీజినల్ రింగ్ రైలు మార్గాన్ని అలైన్‌మెంట్ చేయాలని సూచించారు. ఈ ప్రాజెక్టుతో ప్రాంతీయ రవాణా మెరుగుపడటంతో పాటు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు.

పలు బైపాస్ లైన్లకు ప్రతిపాదనలు

డోర్నకల్--గద్వాల, కల్వకుర్తి--మాచర్ల, కాచిగూడ--జగ్గయ్యపేట, పటాన్‌చెరు--ఆదిలాబాద్, బోధన్--లాతూర్, అక్కన్నపేట బైపాస్ రైల్వే లైన్లను మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

మహబూబాబాద్ సమీపంలో డిపో ఏర్పాటు చేయాలి

దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు చేయనున్న మెగా కోచింగ్, ఫ్రైట్ మెయింటెనెన్స్ డిపోను మహబూబాబాద్ సమీపంలోని అనంతారం గ్రామంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిపో నిర్మాణానికి అవసరమైన 409.1 ఎకరాల భూమిని రైల్వే శాఖకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు మరో బోనస్..

-మొదటిపేజీ తరువాయి

విశేషం. ఇటీవల దసరా బోనస్‌గా ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ. 1.54 లక్షల వరకు చెల్లించారు. ఇప్పుడు ప్రకటించిన దీపావళి బోనస్‌తో కలిపి, కేవలం రెండు పండుగలకు ఒక్కో కార్మికుడు సగటున/గరిష్ఠంగా రూ. 2.65 లక్షల వరకు ప్రయోజనం పొందనున్నారు. ఈ రెండు బోనస్‌ల కోసం సింగరేణి సంస్థ మొత్తంగా రూ. 1,020 కోట్లకు పైగా వెచ్చిస్తోంది. ఇది కార్మికుల పట్ల యాజమాన్యం నిబద్ధతను తెలియజేస్తోంది.

ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ బోనస్ మొత్తాన్ని నవంబర్ 5వ తేదీన నేరుగా అర్హులైన కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి సంబంధిత విభాగాలను ఆదేశించారు. ఈ బోనస్ నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్ (చీజబౌా) పరిధిలోని కార్మికులకు మాత్రమే వర్తిస్తుందని, అధికారులకు ఇది వర్తించదని యాజమాన్యం స్పష్టం చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో భూగర్భ గనుల్లో కనీసం 190 రోజులు, ఓపెన్‌కాస్ట్ గనులు లేదా సర్ఫేస్ విభాగాల్లో 240 రోజులు పనిచేసిన వారికి పూర్తి బోనస్ లభిస్తుంది. కనీసం 30 రోజులు పనిచేసిన వారికి, వారు పనిచేసిన దినాల నిష్పత్తి ప్రకారం బోనస్ చెల్లిస్తారు. ఒకదాని తర్వాత ఒకటిగా రెండు భారీ బోనస్‌లు ప్రకటించడంతో

పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు!

మోతె మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో విద్యుత్ వృథా

ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు.. అధికారుల పర్యవేక్షణ కరువు

పంచాయతీ కార్యదర్శులు, సర్పంచుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం



మోతె, అక్టోబర్ 29 (శుభోదయ డైనమిక్ న్యూస్): ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని, అనవసరంగా విద్యుత్ వాడకాన్ని నివారించాలని ఆదేశాలు జారీ చేస్తుంటే.. మరోవైపు క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. మోతె మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతూ విద్యుత్ వృథా అవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంతో పాటు నామవరం, రాఘవాపురం ఎక్స్‌రోడ్డు, నేరేడువాయి, బోడబండ్లగూడెం, సిరికొండ గ్రామాల్లో గత కొన్ని రోజులుగా పగలు, రాత్రి అనే తేడా లేకుండా వీధి దీపాలు నిరంతరం వెలుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సూర్యుడు నడినెత్తిన ప్రకాశిస్తున్నా వీధి దీపాలను ఆపేవారు కరువయ్యారని విమర్శిస్తున్నారు. గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ, విద్యుత్ వినియోగంపై పర్యవేక్షణ చేయాల్సిన పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో విలువైన విద్యుత్ వృథా అవుతోందని గ్రామస్తులు అంటున్నారు. గతంలో గ్రామసభల్లో వీధి దీపాల నియంత్రణకు ఆటోమేటిక్ స్విచ్‌లను ఏర్పాటు చేస్తామని ప్రకటించినప్పటికీ, ఆ హామీలు ఆచరణలోకి రాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కనీసం వీధి దీపాలకు మాన్యువల్ స్విచ్‌లు ఏర్పాటు చేసి, అవసరమైన సమయాల్లో మాత్రమే వెలిగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం సఫాయి సిబ్బందిని నియమించినప్పటికీ, వారి విధుల నిర్వహణపై కూడా పర్యవేక్షణ కొరవడిందని గ్రామస్తులు, పలువురు వార్డు సభ్యులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలి

విద్యుత్ పొదుపుపై ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, పగటిపూట వీధి దీపాలు వెలుగుతున్న గ్రామాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులకు బాధ్యతలు గుర్తుచేసి, నిర్లక్ష్యం నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజాధనం, విద్యుత్ వనరులు వృథా కాకుండా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ

ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రత్యేక కోర్సుల రూపకల్పనకు అధికారులకు ఆదేశాలు

సూర్యాపేట, అక్టోబర్ 30 (శుభోదయ డైనమిక్ న్యూస్): జిల్లాలోని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. యువతలో ఉన్న నైపుణ్యాలను గుర్తించి, పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా ప్రత్యేక శిక్షణ కోర్సులు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా నైపుణ్యాభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలపై సర్వే నిర్వహించి, ఆ వివరాల ఆధారంగా శిక్షణ కార్యక్రమాలను రూపొందించాలన్నారు.ఎన్ఐఈఎల్ఐటీ, ఆర్‌సెటీ, సీఐటీడీ, టాస్క్ తదితర సంస్థల సమన్వయంతో యువతకు శిక్షణతో పాటు ధ్రువీకరణ పత్రాలు అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. స్థానిక పరిశ్రమలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో ఉపాధి పొందేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు.టాస్క్ సమన్వయంతో జిల్లాలో నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ వెల్లడించారు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే యువతకు విస్తృత స్థాయిలో నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్నవారు: డీఆర్వో డి. ప్రేమ్ రాజు, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ఎం.ఎ. భారతి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సత్యనారాయణ రెడ్డి, ఎన్ఐఈఎల్ఐటీ ప్రతినిధి డాక్టర్ లక్ష్మణ్, ఎన్ఎస్‌డీసీ ప్రతినిధి ప్రతాప్ చారి, ఎస్‌బీఐ ప్రతినిధి వాల్యా నాయక్, సూర్యాపేట పాలిటెక్నిక్ కళాశాల సీనియర్ లెక్చరర్ వజ్రయ్య, హుజూర్‌నగర్ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎన్. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతన్నపై ఇంకెన్ని భారాలు మోపుతారు?

ధాన్యం రవాణా చేసే రైతులపై కేసులు నమోదు చేయవద్దు

ఆర్టీఓ అధికారులకు బీఆర్ఎస్ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ విజ్ఞప్తి

నేరేడుచర్ల, అక్టోబర్ 30 (శుభోదయ డైనమిక్ న్యూస్):పంట పండించేందుకు ప్రకృతితో పోరాడిన రైతు.. పంట అమ్ముకునేందుకు దళారులతో పోరాడుతున్నాడు.. చివరకు పండించిన ధాన్యాన్ని తరలించుకోవడానికి అధికారుల కేసులను కూడా ఎదుర్కోవాలా? అంటూ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం నేరేడుచర్ల కేంద్రంలో రైతులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే రైతులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. అకాల వర్షాలు, తుఫానుల ప్రభావం, విద్యుత్ కోతలు, సాగునీటి కొరతతో తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మొదట క్వింటాలుకు రూ.5 వేల వరకు ధర పలికినా, ప్రస్తుతం దళారుల దోపిడీ కారణంగా రూ.3,500 నుంచి రూ.4 వేలకే విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న రైతులు, మరోవైపు కోసిన ధాన్యాన్ని ట్రాక్టర్లలో మిల్లులకు తరలించే సమయంలో అధిక లోడు, వాహన పత్రాల పేరుతో ఆర్టీఓ అధికారులు కేసులు నమోదు చేయడం మరింత ఆందోళన కలిగిస్తోందన్నారు.

రైతుకు గిట్టుబాటు ధర లేదు.. సాగుకు సరిపడా విద్యుత్ లేదు.. పంటకు నీరు లేదు.. ప్రకృతి సహకారం లేదు.. దళారుల నుంచి రక్షణ లేదు. ఇన్ని సమస్యల మధ్య పండించిన ధాన్యాన్ని తరలించుకోవడానికీ ఇబ్బందులు ఎదురైతే రైతు తన బాధ ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. ఆర్టీఓ అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, ధాన్యం రవాణా చేస్తున్న రైతులపై అధిక లోడు, వాహన పత్రాల పేరుతో కేసులు నమోదు చేయకుండా నిబంధనల పరిధిలో తగిన వెసులుబాటు కల్పించాలని చేతులెత్తి విజ్ఞప్తి చేశారు.ప్రతి సమస్యకు రైతే బాధితుడిగా మారుతున్నాడని, ప్రతి భారాన్ని రైతుపైనే మోపడం సరికాదన్నారు. రైతును ఇబ్బంది పెట్టకుండా అండగా నిలవాలని, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని పేర్కొన్నారు. రైతు కంట కన్నీరు రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో తకెళ్ల నాగార్జున, షేక్ నాగుల్ మీరా, ఆరె శ్రీకాంత్, సైదా నాయక్, పత్తిపాక రమేష్, అమరవరపు సతీష్ కుమార్, గౌతమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు పొంచి ఉన్నా మృత్యు బావి

మూలమలూపున బావి రక్షణ కరువు

ప్రాణంపోతేనే అధికారులు స్పందిస్తారా

శుభోదయ డైనమిక్ న్యూస్ మోతె అక్టోబర్ 30 మండలంలో ఘోర ప్రమాదం జరగడానికి అధికారులు ఎదురుచూస్తున్నారా ప్రాణాలు పోతే కానీ కళ్ళు తెరవరా అంటూ స్థానిక ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు పూర్తి వివరాలకు వెళితే మండల పరిధిలోని మామిల్లగూడెం నుంచి విభాలపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే గాళ్ళచెరువు వాగు సమీపంలో ఉన్న మూల మలుపుల ప్రమాదకర బావి ప్రయాణికుల గుండెల్లో రైలు పరిగెత్తిస్తుంది ఈ బావి ప్రధాన రహదారి పక్కనే కనీసం బావి కి రక్షణ కవచం లేకుండా కళ్ళు తెరిచి కళ్ళు మూసే లోపలనే ప్రమాదం జరిగి అవకాశాలు చాలా ఉన్నాయి ఈ బావి దరి రోజురోజుకొంత బావి దరి కూలి రోడ్డును అనుకున్నది

కళ్ళు మూసుకున్న యంత్రాంగం

రోడ్డుకు అత్యంత సమీపంలో కనీసం అడుగు దూరం కూడా లేకుండా ఉన్న ఈ మృత్యుభావికి ఎలాంటి రక్షణ కూడా కానీ కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన పాపానికి పోనీ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా ఈ రహదారి మరింత ఇరుకుగా మరి వాహనదారాలకు బెంబెల్లి తీస్తుంది అదుపు తప్పితే ప్రాణాలు పోయినట్లే

ఈ రహదారి గుండా ప్రతిరోజు వందలాది బైకులు ఆటోలు లారీలు వ్యవసాయ ట్రాక్టర్లు ప్రధానంగా స్కూల్ బస్సులు వెళుంటాయి ముఖ్యంగా రాత్రి వేళల్లో లైట్లు వెలుతురు సరిగ్గా లేక ఎదురుగా వచ్చే వాహనాలకు సైడ్ ఇచ్చే క్రమంలో ఏ మాత్రం అదుపు తప్పి వాహనంతోపాటు బావిలేని పడడం ఖాయం ఆ

క్షణం రెప్పపాటుగా ప్రాణాలు గాల్లో కలవడం ఖాయం అందుకు చిన్నపిల్లలు బైక్ ప్రయాణికులు ఇప్పుడు ఏ ప్రమాదాన్ని గురవుతానునని భయమేస్తుంది అని స్థానిక గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా పెద్ద ప్రమాదం జరిగి ఎవరో ఒకరి ప్రాణాలు పోతనే తప్ప ఈ బాయ్ కి రక్షణ గోడలు గాని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసే సూచనలు కనిపించడం లేదని తక్షణమే సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన భావి చుట్టూ బలమైన రక్షణ కూడా ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు

డంపింగ్ యార్డును శాశ్వతంగా తరలించాలి

ఈటల రాజేందర్ జన సంకల్ప యాత్రకు నాలుగో రోజు విశేష స్పందన

దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు: ఎంపీ ఈటల

కీసర, అక్టోబర్ 30, శుభోదయ డైనమిక్ న్యూస్:
జవహర్‌నగర్ డంపింగ్ యార్డును శాశ్వతంగా తరలించాలనే డిమాండ్‌తో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన జన సంకల్ప యాత్ర నాలుగో రోజు కీసర, చీర్యాల గ్రామాలకు చేరుకుంది. ఈ సందర్భంగా కీసర, చీర్యాల గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంపీ ఈటల రాజేందర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ జవహర్‌నగర్ డంపింగ్ యార్డు కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వెలువడే దుర్వాసనతో రోడ్లపై తిరగలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని

దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డును శాశ్వతంగా మూసివేసి, మరో ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా డంపింగ్ యార్డు పరిధిని విస్తరించి, సామర్థ్యానికి మించి అధిక టన్నుల చెత్తను ఇక్కడే నిల్వ చేస్తున్నారని విమర్శించారు. ఈ పాదయాత్రలో నాగారం డివిజన్ కార్యదర్శి పుల్కా శ్రీకాంత్, పొన్నాల వినయ్ రెడ్డి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని యాత్రకు మద్దతు తెలిపారు.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో అక్రమ బియ్యం వ్యాపారంపై పౌరసరఫరాల శాఖ కొరడా

బియ్యం దుకాణాలు, గోదాముల్లో ఆకస్మిక తనిఖీలు

మేడ్చల్--మల్కాజిగిరి, అక్టోబర్ 30 శుభోదయ డైనమిక్ : తెలంగాణ పౌరసరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు బియ్యం ధరల పెరుగుదలను నియంత్రించడంతో పాటు అక్రమ వ్యాపార కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు ఉప్పల్, బాలానగర్ సర్కిళ్ల పరిధిలోని బియ్యం దుకాణాలు, గోదాముల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.
స్థానిక పౌరసరఫరాల శాఖ అధికారుల పర్యవేక్షణలో పలు వ్యాపార కేంద్రాలను తనిఖీ చేయగా, తూకాల్లో తక్కువ బియ్యం ఇవ్వడం, అధిక ధరలకు విక్రయించడం, సరైన స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలను నిర్వహించకపోవడం వంటి పలు ఉల్లంఘనలు వెలుగులోకి వచ్చాయి. ఈ తనిఖీల్లో నలుగురు వ్యాపారులు అక్రమ వ్యాపార కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తించారు. వారిపై క్రిమినల్ కేసులతో పాటు కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. ఇకపై జిల్లాలోని అన్ని బియ్యం వ్యాపార కేంద్రాల్లో పౌరసరఫరాల శాఖ, లీగల్ మెట్రాలజీ, ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ బృందాలు ప్రతిరోజూ తనిఖీలు

నిర్వహించనున్నాయి. వినియోగదారులను మోసం చేయడం, బియ్యం నిల్వలను అక్రమంగా దాచిపెట్టడం, ప్రభుత్వం నిర్దేశించిన ధరల కంటే అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత చట్టాల ప్రకారం తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. వినియోగదారులు ఆందోళన చెందవద్దు జిల్లాలో బియ్యం నిల్వలు, మార్కెట్‌లో లభ్యత, ధరలను

నిరంతరం పర్యవేక్షిస్తున్నామని జిల్లా పౌరసరఫరాల అధికారి తెలిపారు. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు శాఖ నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. బియ్యం నిల్వలు సరిపడా ఉన్నందున ప్రజలు ఆందోళన చెందవద్దని, అవసరానికి మించి కొనుగోళ్లు చేసి అనవసర భయాందోళనలకు గురికావద్దని సూచించారు. జిల్లావ్యాప్తంగా మార్కెట్‌పై నిరంతర నిఘా ఉంచి ధరలు నియంత్రణలో ఉండేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

నాగారం నారాయణ ఒలింపియాడ్ స్కూల్‌లో ఘనంగా నారాయణ ప్రీమియం లీగ్ -- 2026

కీసర , అక్టోబర్ 30 శుభోదయ డైనమిక్ నారాయణ ఒలింపియాడ్ స్కూల్ నాగారం బ్రాంచ్‌లో నారాయణ ప్రీమియం లీగ్ (ఎన్ పి ఎల్) -- క్రీడా సంబరాలు 2026 ఘనంగా నిర్వహించారు. అక్టోబర్ 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో 4వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ క్రీడా పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ క్రీడా నైపుణ్యాలు, జట్టుగా పనిచేసే సామర్థ్యం, పట్టుదల, పోటీతత్వాన్ని చాటుకున్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడింది. ఈ క్రీడా పోటీలను నారాయణ సంస్థ ఎ జీ ఎం పురుషోత్తం రెడ్డి, హైస్కూల్ ఆర్ అండ్ డి హెడ్ శ్రీలక్ష్మి, హైస్కూల్ కోఆర్డినేటర్ కిరణ్, ఈ చాంప్స్ ఆర్ అండ్ డి హెడ్ సర్వాణి రెడ్డి, ఈ – చాంప్స్ కోఆర్డినేటర్ దీప్తి, బ్రాంచ్ ప్రిన్సిపాల్ శోభా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ఎఓ మనోజ్ తదితరులు వీక్షించారు. విద్యార్థుల క్రీడా ప్రతిభను అభినందిస్తూ వారిని ప్రోత్సహించారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఎన్ పి ఎల్ క్రీడా సంబరాలు విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

మునగాల మండలం నుంచి 2 వేల మంది రైతులను సమీకరించాలి

నవంబర్ 5 నుంచి గ్రామగ్రామాన ప్రచార కార్యక్రమాలు

మునగాల, అక్టోబర్ 30 (శుభోదయం డైనమిక్ న్యూస్): అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బుర్రి శ్రీరాములు పిలుపునిచ్చారు. శుక్రవారం మునగాలలోని సుందరయ్య భవనంలో చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 15, 16, 17, 18 తేదీల్లో నల్గొండలో రైతు సంఘం 36వ జాతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రకు ప్రతీకగా నిలిచిన మునగాల పరగణం నుంచి ఈ మహాసభలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. మండలం నుంచి రైతు సంఘం ఆధ్వర్యంలో 2 వేల మంది రైతులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. నవంబర్ 5 నుంచి డప్పు దళాలు, కోలాట బృందాలు, కళాకారులతో గ్రామగ్రామాన ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల్లో 5 వేల కుటుంబాలను ప్రత్యక్షంగా కలిసి మహాసభల ప్రాధాన్యతను వివరించాలని సూచించారు. జాతీయ మహాసభల విజయవంతానికి మునగాల మండలం ముందుండాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, షేక్ సైదా, బచ్చలకూరి స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి, స్టాలిన్ రెడ్డి, జ్యోతి, సైదులు, మల్లారెడ్డి, రమేష్, కృష్ణారెడ్డి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ఈరోజు మఠంపల్లి నందు శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి పంచలోహ విగ్రహ తయారీ ప్రారంభం...!

శుభోదయ డైనమిక్ న్యూస్ మఠంపల్లి : మండలం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం : మఠంపల్లి లో ఈరోజు ఉదయం 9 గంటలకు అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహ తయారీ ప్రారంభం. భక్తుల సమక్షంలో పంచలోహాలు బంగారం కరిగించి విగ్రహాల రూపకల్పన. ఆలయ ప్రాంగణంలో శిల్పులు సాంప్రదాయ పద్ధతిలో పంచలోహం కరిగించి అయ్యప్ప స్వామి విగ్రహాన్ని రూపొందించే పనులు చేపట్టారు.. అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహాలను విరాళంగా అందజేశారు, భక్తులు సమర్పించిన లోహాలతోని అయ్యప్ప స్వామి విగ్రహంతో పాటు పీఠం, మకర తోరణాన్ని శిల్పులు రూపొందిస్తున్నారు. అయ్యప్ప స్వామి విగ్రహంలో వినియోగించేందుకు దాతలు 180 గ్రాముల బంగారాన్ని అందజేశారు. ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలకు సంబంధించిన తేదీలను త్వరలో ఖరారు చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిష్ట మహోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. 23 ఏళ్ల నిరీక్షణకు తెర, భక్తుల్లో హర్షం 23 సంవత్సరాలగా నిలిచిపోయిన దేవాలయ నిర్మాణ కార్యక్రమాలు తిరిగి ముందుకు సాగుతూ ఆలయ ప్రతిష్ట మహోత్సవాలకు సిద్ధమవుతుండడంతో అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ స్వామి వారి ఆలయ ప్రారంభోత్సవానికి సిద్ధమవుటం గ్రామంలో ఆనందోత్సవాన్ని నింపుతుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల నిర్వహణ భక్తులు తమకు తోచిన విధంగా విరాళాలు అందించి సహకరించాలని కోరారు. భక్తుల సహకారంతో ప్రతిష్ట మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అయ్యప్ప స్వామి వారి ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యాలు కావాలని అయన కృపకు పాత్రులు కావాలని కోరారు.

భారంగా ఇళ్ల నిర్మాణం

హైదరాబాద్ : దేశీయ రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రస్తుతం ధరల మంట తీవ్రంగా వేధిస్తోంది. నిర్మాణ రంగానికి అత్యంత కీలకమైన సిమెంట్, ఇనుము , ఇటుకలు, కంకర , ఇతర ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడం కొత్త ప్రాజెక్టుల నిర్మాణ వ్యయాన్ని ఆకాశానికి ఎత్తేసింది. దీనికి తోడు రవాణా ఖర్చులు, నిపుణులైన కార్మికుల వేతనాలు పెరగడంతో ప్రాజెక్ట్ వ్యయాలు అంచనాలను మించిపోతున్నాయని రియల్ ఎస్టేట్ డెవలపర్లు , బిల్డర్ల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కొంతకాలంగా అంతర్జాతీయ పరిణామాలు, ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో స్టీల్ మరియు సిమెంట్ ధరల్లో తీవ్రమైన హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయి. ప్రాజెక్ట్ ప్రారంభంలో అనుకున్న అంచనా వ్యయానికి , ప్రాజెక్ట్ పూర్తయ్యే సమయానికి అవుతున్న వాస్తవ వ్యయానికి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోందని డెవలపర్లు వాపోతున్నారు. లాభాల మార్జిన్లు దారుణంగా పడిపోవడమే కాకుండా, ఇప్పటికే ప్రారంభించిన ప్రాజెక్టులను అనుకున్న సమయానికి పూర్తి చేయడం బిల్డర్లకు పెద్ద సవాలుగా మారింది.పెరిగిన నిర్మాణ వ్యయాల భారాన్ని మోయలేక డెవలపర్లు అనివార్యంగా ఆ అదనపు భారాన్ని చదరపు అడుగు రేట్ల రూపంలో గృహ కొనుగోలుదారులపైనే వేయాల్సి వస్తోంది. దీనివల్ల హైదరాబాద్ వంటి మహానగరాల్లో సొంతింటి కల నెరవేర్చుకోవాలనుకునే సామాన్య, మధ్యతరగతి వర్గాలకు ఇళ్ల ధరలు మరింత దూరమవుతున్నాయి. ఇప్పటికే రూ. 50 లక్షల లోపు లభించే అందుబాటు ధరల ఇళ్ల ప్రాజెక్టులు తగ్గిపోయి, సగటు ప్లాట్ , ఫ్లాట్ ధర రూ. 1 కోటికి పైగా చేరుకోవడానికి ఈ నిర్మాణ వ్యయాల పెరుగుదలే ప్రధాన కారణం.ఈ సంక్షోభం

నడిగూడెం మండలాన్ని తీవ్ర కరువు మండలంగా ప్రకటించాలి

పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలి: బెల్లంకొండ సత్యనారాయణ

నడిగూడెం, అక్టోబర్ 30 (శుభోదయ డైనమిక్ వార్త): నడిగూడెం మండలాన్ని తీవ్ర కరువు మండలంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వచ్చే నెల 15 నుంచి 18వ తేదీ వరకు నల్గొండ పట్టణంలో నిర్వహించనున్న ఆల్ ఇండియా కిసాన్ మహాసభల ప్రచారంలో భాగంగా మండలంలోని కరివిరాల, చెన్నకేశవపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో చాలీచాలని విద్యుత్ సరఫరా, వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మెట్ట పంటలు, వరి నాట్లు వేసుకున్న సమయంలో తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు పత్తి, వరి పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని, నడిగూడెం మండలాన్ని తీవ్ర కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, ఎస్కే మస్తాన్, కేశగాని భద్రయ్య, పుచ్చ అంజయ్య, వెంకట్ రెడ్డి, సతీష్ రెడ్డి, రామిరెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫాక్స్ సాగర్ చెరువును మినీ ట్యాంక్ బండ్ తీర్చిదిద్దుతా హైడ్రా కమిషనర్ రంగనాథ్

మేడ్చల్ అక్టోబర్ 30 శుభోదయ డైనమిక్ : ఏడాదిలో ఫాక్స్ సాగర్ చెరువును మినీ ట్యాంక్ బండ్ తీర్చిదిద్దుతామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. శుక్రవారం ఆయన జీడిమెట్ల ఫాక్స్ సాగర్ చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 490 ఎకరాల ఫాక్స్ సాగర్ చెరువును తిరిగి పునరుద్ధరిస్తామన్నారు. చెరువు ఆక్రమణలను పూర్తిగా తొలగిస్తామని పేర్కొన్నారు. మురుగునీరు చేరకుండా ఎస్టీపీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. చెరువు చుట్టూ అక్రమ బోర్లు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఏడాదిలో అభివృద్ధి పనులు పూర్తి చేసి.. సీఎం చేతుల మీదుగా ప్రారంభించేలా చేస్తామని తెలిపారు.

నామవరం హైస్కూల్లో రిటైర్డ్ ప్రధానో ఉపాధ్యాయులు క్రీడా దుస్తుల పంపిణీ

శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే అక్టోబర్ 30 మోతే మండలం నామవరం హైస్కూల్ నందు క్రీడా దుస్తుల పంపిణీ పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి క్రీడలు ఎంతో ఎంతగానో చేస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి రామ్ రెడ్డి అన్నారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన క్రీడా దుస్తులపంపిణీ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేసిన ఇటీవల పదవి విరమణ పొందిన బోగోజు లక్ష్మీనరసింహ చారి పాఠశాలపై తనకున్న మమకారంతో పాఠశాల సిబ్బంది కోరగానే తన తండ్రి అయిన బోగోజు జనార్ధన చారి జ్ఞాపకార్థం 20వేల రూపాయల విలువల గల క్రీడా దుస్తులు విద్యార్థులకు అందించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు లక్ష్మీ నరసింహ చారి నీ ఘనంగా సన్మానించారు

ఘనంగా తురక కాశ సంక్షేమ సంఘం జెండా ఆవిష్కరణ

రంగయ్యగూడెం, సిరికొండ గ్రామాల్లో జెండాలను ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్

మోతె, అక్టోబర్ 30, శుభోదయ డైనమిక్ న్యూస్: తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లాలోని అనంతగిరి మండలం రంగయ్యగూడెం, మోతె మండలం సిరికొండ గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు షేక్ జానీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్ పాల్గొని సంఘం జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం ఐక్యత, అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహీం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ నూర్ మహమ్మద్, షేక్ యాకుబ్ పాషా, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు షేక్ సిపాయి పాషా, సూర్యాపేట జిల్లా గౌరవాధ్యక్షుడు షేక్ లతీఫ్‌తో పాటు సంఘం నాయకులు షేక్ సయ్యద్, షేక్ అబ్బాస్, షేక్ నాగుల్ మీరా, షేక్ లతీఫ్ పాషా, షేక్ సమీర్, షేక్ అన్వర్, ఉస్మాన్, బాల సైదా, షేక్ మదర్, షేక్ ఖాసిం, నజీర్, బడే సాబ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల లింగమల్లమ్మ మృతి బాధాకరం

బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు గారు

శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే మోతే మండలం సర్వారం గ్రామానికి చెందిన ఉప్పల లింగమల్లమ్మ మృతి బాధాకరమని బిబిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట సర్పంచ్ నగేష్ , ఉప సర్పంచ్ మన్సూరు, నాయకులు మారగాని వెంకటయ్య, వీరబోయిన లింగయ్య, వార్డు మెంబర్ మల్సూర్, బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తల, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తుఫాను దెబ్బకు నేలకొరిగిన పంట.. రైతుకు తీవ్ర నష్టం

నడిగూడెం, అక్టోబర్ 30 (శుభోదయ డైనమిక్ వార్త): నడిగూడెం మండల కేంద్రానికి చెందిన రైతు పందిరి శ్రీనివాస్ రెడ్డి సాగు చేసిన పంట తుఫాను ప్రభావంతో పూర్తిగా నేలకొరిగింది. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంట చేతికొచ్చే సమయంలో దెబ్బతినడంతో తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనూ తుఫాను కారణంగా ఇదే విధంగా పంట నష్టపోయానని తెలిపారు. వరుస ప్రకృతి వైపరీత్యాలతో అప్పుల భారం పెరుగుతోందని, ప్రభుత్వం పంట నష్టాన్ని పరిశీలించి తగిన పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

దీపావళి కానుకగా పీఆర్సీ జీవోలు విడుదల చేయాలి

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్

నడిగూడెం, అక్టోబర్ 30 (శుభోదయ డైనమిక్ న్యూస్): దీపావళి పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు పీఆర్సీ జీవోలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ అధ్యక్షుడు ఎండీ ఖలీల్ అహ్మద్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన ఎన్ఎస్పీ రిటైర్డ్ ఉద్యోగి, సంఘం సీనియర్ సభ్యుడు షేక్ ఇబ్రహీం, బృందావనపురం గ్రామానికి చెందిన ఫ్యామిలీ పెన్షనర్ యర్రా అనసూర్యమ్మ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాలతో సత్కరించి, స్వీట్లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న పెన్షనర్లు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని సంఘం నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ జాయింట్ సెక్రటరీ గుండు అనంత రాములు, మండల శాఖ కార్యదర్శి రావూరి బాలాజీ నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దున్న అంజయ్య, కుటుంబ సభ్యులు నారాయణరెడ్డి, కవితారెడ్డి, వసంత, బంధుమిత్రులు పాల్గొన్నారు.

భద్రమ్మ మృతి పార్టీకి తీరని లోటు: అనంతుల ఆంజనేయులు

నడిగూడెం, అక్టోబర్ 30 (శుభోదయ డైనమిక్ వార్త): రామపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఒరికెల గాంధీ సైదులు మాతృమూర్తి వరికెల భద్రమ్మ పార్థివదేహానికి మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రమ్మ మృతి ఎంతో బాధాకరమని, పార్టీ కోసం ఆమె చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు నలమాద నారాయణరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, గురవయ్య, సురేష్, కోటిరెడ్డి, వెంకట్ రెడ్డి, ఏలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు తాటి చెట్టు దగ్ధం

కుషాయిగూడ, అక్టోబర్ 30 (శుభోదయ డైనమిక్ న్యూస్): శివసాయినగర్‌లో శు క్రవారం సాయంత్రం పిడుగుపడటంతో ఓ తాటి చెట్టు పూర్తిగా దగ్ధమైంది. పిడుగుపాటు ధాటికి చెట్టుకు మంటలు అంటుకుని పూర్తిగా కాలిపోయింది. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.ం

చైన్ స్నాచింగ్ దొంగల అరెస్ట్ - రూ.4 లక్షల బంగారం స్వాధీనం

జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్

శుభోదయ డైనమిక్ న్యూస్, అక్టోబర్ 30, సూర్యాపేట : ఒంటరి మహిళలను లక్ష్యంగా చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు ఖమ్మం దొంగలను టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు– షేక్ ఖాసీం ఏ షన్ను (23), తుమ్మాటి భరత్ (24), ఇద్దరూ ఖమ్మం జిల్లా వాసులు. వీరిపై గతంలో గంజాయి, దొంగతనం కేసులు ఉన్నాయి.
అక్టోబర్ 26న శ్రీరాంనగర్ కాలనీలో, 11న కోదాడలో కిరాణా షాపుల్లో మహిళల మెడలో నుంచి పుస్తెల తాడు లాక్కొని పరారయ్యారు. సీసీటీవీ ఆధారంగా ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద ఎస్ఐ గోపికృష్ణ బృందం పట్టుకుంది. బంగారాన్ని ముత్తూట్ ఫైనాన్స్ లో కుదవ పెట్టారు. ఇలాంటి వారిపై జిల్లా బహిష్కరణ, పీడీ యాక్ట్ నమోదు చేస్తామని, మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేసు ఛేదించిన ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ గోపికృష్ణ బృందాన్ని అభినందించారు.

పోలీస్ అమరవీరులకు ఘనంగా కొవ్వొత్తుల ర్యాలీ

విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలు చిరస్మరణీయం

జిల్లా ఎస్పీ కె. నరసింహ

శుభోదయ డైనమిక్ న్యూస్, అక్టోబర్ 30, సూర్యాపేట : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె. నరసింహ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా పాల్గొన్నారు. అమరవీరుల స్మారకార్థం కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది, సైనికులు, కేంద్ర బలగాల జవాన్లు నిరంతరం విధులు నిర్వహిస్తూ దేశ, రాష్ట్ర భద్రతకు అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమరులైన బడే సాహెబ్, లింగయ్య, మహేశ్వర్, కలమలాకర్‌ల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు.అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువకూడదని, ప్రజల రక్షణ కోసం వారు చేసిన ప్రాణత్యాగం పోలీస్ శాఖకు గర్వకారణమని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, ఆర్మ్డ్ డీఎస్పీ నరసింహాచారి, పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్ఎస్ఐలు, పోలీస్ సంఘం అధ్యక్షుడు రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల ముఖాలపై చిరునవ్వు చిందిస్తున్న వికాస తరంగిణి

కార్యకర్తలను అభినందించిన పటేల్ రమేష్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ నివేదిత లక్ష్యాది

శుభోదయ డైనమిక్ న్యూస్, అక్టోబర్ 30, సూర్యాపేట :సూర్యాపేట వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో శ్రీ చిన్న జీయర్ స్వామివారి పుట్టినరోజులు పురస్కరించుకొని ప్రతి సంవత్సరం దీపావళి పండుగకు పేదల ముఖాలపై చిరునవ్వు చిందించే కార్యక్రమం నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమము అని ఇట్టి కార్యక్రమం నిర్వహిస్తున్న వికాస తరంగిణి కార్యకర్తలను ముఖ్య అతిథిగా పాల్గొన్న పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది లు అభినందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 800 మందికి పైగా వృద్ధులకు బీదలకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్మూర్తి గాయత్రి, మొరిశెట్టి శ్రీనివాస్, నల్లన్ చక్రవర్తుల వేణుగోపా లాచార్యులు, మురళీధరా చార్యులు, వికాస తరంగిణి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చేవెళ్ల గిరిజన డిక్లరేషన్ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

తండాల వెనుకబాటుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

గిరిజన గళం -- తండాలో నిద్ర పాదయాత్రకు గిరిజన సంఘాల సంపూర్ణ మద్దతు



హుజూర్‌నగర్, శుభోదయ డైనమిక్ న్యూస్: చేవెళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన గిరిజన డిక్లరేషన్‌ను ఇప్పటివరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోతు హుస్సేన్ నాయక్ విమర్శించారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్‌హాల్‌లో గిరిజన గళం -- తండాలో నిద్ర పాదయాత్ర చేరుకున్న సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనులకు మంత్రి పదవి కల్పించాలని, నామినేటెడ్ పదవుల్లో లంబాడీలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. తండాల అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలని, అర్హులైన గిరిజనులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. గిరిజనుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు తండాల అభివృద్ధిని విస్మరించిందని విమర్శించారు. గిరిజనుల కోసం ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గిరిజన గురుకులాల్లో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, సేవాలాల్ మహారాజ్ మందిరంతో పాటు గోర్ ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలని కోరారు. గిరిజనులపై దాడులు, హత్యాచారాలు పెరుగుతున్నాయని, కొన్ని ప్రాంతాల్లో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా వారి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు.

అనంతరం గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది నగేష్ రాథోడ్ మాట్లాడుతూ తండాల వెనుకబాటుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని విమర్శించారు.

యాత్రకు సంఘాల మద్దతు

గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నగేష్ రాథోడ్, లంబాడా హక్కుల పోరాట సమితి జాతీయ కన్వీనర్ వెంకట్రాం నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ధీరావత్ రవి నాయక్ తదితరులు యాత్రకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్, జిల్లా అధ్యక్షుడు ధరావత్ రవీందర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగునాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధరావత్ రాజేశ్ నాయక్, బాలు నాయక్, శివరాం నాయక్, చక్రు నాయక్, కృష్ణ నాయక్, లావుడియా శ్రీను నాయక్, నాగరాజు నాయక్, నరసింహ నాయక్, సైదా నాయక్, చందు నాయక్, హేమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు. వివిధ గిరిజన సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

చిలుకూరు పీహెచ్‌సీకి భద్రత కరువు.. వరదల్లో కూలిన గోడకు మోక్షమెప్పుడు?

అధికారుల నిర్లక్ష్యంతో ఆస్పత్రి ఆవరణలో వీధి కుక్కలు, పశువుల సంచారం -- భయాందోళనలో రోగులు!

శుభోదయ డైనమిక్ న్యూస్ -- చిలుకూరు, అక్టోబర్ 30: చిలుకూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ ప్రాణాధారంగా నిలుస్తున్న చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ప్రస్తుతం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2024లో వచ్చిన భారీ వరదల కారణంగా ఆస్పత్రి ప్రహరీ గోడ తీవ్రంగా దెబ్బతిని కూలిపోయినప్పటికీ, ఏళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు దాని పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ వందలాది మంది గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, చిన్నారులు వైద్య సేవల కోసం వచ్చే ఈ ఆస్పత్రికి కనీస భద్రత లేకుండా పోయింది. ప్రహరీ గోడ లేకపోవడంతో వీధి కుక్కలు, పశువులు ఆస్పత్రి ఆవరణలోకి స్వేచ్ఛగా ప్రవేశిస్తూ అపరిశుభ్ర వాతావరణానికి కారణమవుతున్నాయి. ముఖ్యంగా రాత్రివేళల్లో అత్యవసర వైద్యం కోసం వచ్చే రోగులు, విధులు నిర్వహించే వైద్య సిబ్బంది భద్రతపై ఆందోళన నెలకొంది. లక్షలాది రూపాయల నిధులతో వైద్య పరికరాలు, మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెబుతున్న పాలకులు, ప్రజారోగ్యానికి అత్యంత కీలకమైన ఆస్పత్రికి రక్షణగా ఉండే ప్రహరీ గోడ నిర్మాణాన్ని ఎందుకు విస్మరిస్తున్నారనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. వరదల సమయంలో గోడ కూలిపోయినప్పటి నుంచి ఇప్పటివరకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్య పరిష్కారంపై తగిన చర్యలు తీసుకోకపోవడం విచారకరమని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి చిలుకూరు పీహెచ్‌సీ ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి, పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు ప్రాణాధారమైన ఆస్పత్రికే రక్షణ లేకపోతే రోగుల భద్రతకు బాధ్యత ఎవరిది? కూలిన గోడను ఇకనైనా పునర్నిర్మించరా?ఆస్పత్రి భద్రతకై ఇకనైనా అధికారులు స్పందించరా? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు

చట్టాలపై అవగాహనతో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి: ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఉమర్

కోదాడ శుభోదయ డైనమిక్ వార్త అక్టోబర్ 29 కోదాడ పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఉమర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి ఉమర్ మాట్లాడుతూ - విద్యార్థులు పోక్సో చట్టం-2012 పై అవగాహన కలిగి ఉండాలని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లను గుర్తించి అప్రమత్తంగా మెలగాలని సూచించారు. రాజ్యాంగంలోని ప్రాథమిక విధులు, చట్టాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. గట్ల నరసింహారావు మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులేనని, తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి, న్యాయవాదులు సీతారామరాజు, కన్నన్ సాబ్, పెద్దబాబు, నవీన్ కుమార్, సామ, హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.లి బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఉమర్, పక్కన బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు తదితరులు.

అమెరికన్ల ఉద్యోగాలు విదేశీయులకు ఇస్తే ఊరుకోం.. కంపెనీలకు వాన్స్ వార్నింగ్

వాషింగ్టన్ విదేశీ కార్మికుల నియామకంలో వీసా మోసాలపై చర్యలు తీసుకుంటామన్న వాన్స్అమెరికన్లను తొలగించి విదేశీయులను నియమించే కంపెనీలను లక్ష్యంగా చేసుకున్నామని వెల్లడితయారీ రంగంలో 670 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చినట్లు ప్రకటనఓడరేవులు, చమురు శుద్ధి కేంద్రాలు, కర్మాగారాల విస్తరణతో స్థానికంగా ఉద్యోగాలు పెరుగుతాయని ఆశాభావంయువతకు ఇళ్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామని వెల్లడిఅమెరికన్ల ఉద్యోగాలను విదేశీ కార్మికులకు కట్టబెట్టే కంపెనీలపై చర్యలు తీసుకుంటామని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పష్టం చేశారు. వీసా మోసాలకు పాల్పడే సంస్థలు, అమెరికా ఉద్యోగులను తొలగించి వారి స్థానంలో విదేశీ కార్మికులను నియమించే కంపెనీల యాజమాన్యాలే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. టెక్సాస్‌లోని వెదర్‌ఫోర్డ్‌లో ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ సార్వభౌమాధికారం అంటే అమెరికా పౌరుల ప్రయోజనాలను కాపాడటమేనని వాన్స్ అన్నారు. అమెరికా ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో విదేశీ కార్మికులను నియమించే సంస్థలపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అయితే ఏయే కంపెనీలపై దర్యాప్తు జరుగుతోంది? ఏ వీసా కేటగిరీకి సంబంధించి అక్రమాలు జరిగాయి? అనే వివరాలను ఆయన వెల్లడించలేదు. అమెరికా కార్మికులకు మేలు చేసేలా వాణిజ్య విధానాలను రూపొందిస్తున్నామని వాన్స్ చెప్పారు. దేశంలో కొత్తగా 670 బిలియన్ డాలర్ల తయారీ రంగ పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఓడరేవులు, చమురు శుద్ధి కేంద్రాలు, కర్మాగారాల విస్తరణతో స్థానికంగా ఉద్యోగాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధిలో టెక్సాస్ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. యువత సొంత ఇల్లు కొనుగోలు చేయగలిగేలా చర్యలు తీసుకుంటున్నామని వాన్స్ తెలిపారు. వాల్‌స్ట్రీట్ సంస్థలు, విదేశీ పెట్టుబడిదారులు ఇళ్ల కొనుగోళ్లపై చూపే ప్రభావాన్ని తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. టిప్స్ ద్వారా వచ్చే ఆదాయం, అదనపు పని గంటల వేతనాలు, సీనియర్లకు పన్ను ఉపశమనం కల్పించే చర్యలను ప్రస్తావించారు. చిన్నపిల్లలున్న కుటుంబాలకు ప్రయోజనాలు పెంచడంపైనా మాట్లాడారు. యువత సొంత ఇళ్లు కొనుక్కొని, కుటుంబాలను ఏర్పరచుకుని, స్థిరమైన ఉద్యోగాలతో జీవించే పరిస్థితులు రావాలని వాన్స్ ఆకాంక్షించారు. తన చిన్ననాటి అనుభవాలను గుర్తుచేసుకుంటూ.. మందులు కొనాలా? ఆహారం కొనాలా? అని ఆలోచించాల్సిన పరిస్థితులు తన కుటుంబంలో ఉండేవని చెప్పారు. సామాన్య కుటుంబాల

విద్యా, పరిశోధనా రంగాల్లో విశేష కృషికి గుర్తింపుకు డాక్టర్ రోహిణి రొండ్లకు అకాడమీ ఫర్ సైన్స్,

టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ (ఎఎస్ టిసి) జీవితకాల సభ్యత్వం

మేడ్చల్ -మల్కాజ్ గిరి అక్టోబర్ 30 శుభోదయ డైనమిక్ : హైదరాబాద్‌లోని విద్యా జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విజెఐటి). కళాశాలలలో కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ రోహిణి రొండ్ల అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూని కేషన్ (ఎఎస్ టి సి) జీవితకాల సభ్యత్వానికి ఎంపికయ్యారు. విద్యా, పరిశోధనా రంగాల్లో ఆమె అందించిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ సభ్యత్వం లభించింది. 2026 అక్టోబర్ 30న హైదరాబాద్‌లోని సిఎస్‌ఐఆర్ -నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్ జి ఆర్ ఐ) సంయుక్తంగా నిర్వహించిన అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ (ఎ ఎస్ టి సి) వార్షిక సదస్సు ప్రారంభ సమావేశంలో భారత ప్రభుత్వ భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ టి. శ్రీనివాస కుమార్ ఆమెకు జీవితకాల సభ్యత్వ ధ్రువీకరణ పత్రాన్ని అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఏ ఎస్ టి సి, సీఎస్‌ఐఆర్ మరియు ఎన్జీఆర్‌ఐ, సంయుక్తంగా నిర్వహించాయి. విద్య బోధన, పరిశోధనా రంగాల్లో 25 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన డాక్టర్ రోహిణి అంతర్జాతీయ స్థాయి పీర్-రివ్యూడ్ పరిశోధనా పత్రికల్లో సుమారు 50 పరిశోధనా వ్యాసాలను ప్రచురించారు. ఆమె హెచ్-ఇండెక్స్ 19, ఐ10-ఇండెక్స్ 25గా ఉన్నాయి.ఆమె ప్రతిభకు గుర్తింపుగా బెస్ట్ ఉమెన్ రీసెర్చర్ అవార్డు, బెస్ట్ ప్రెజెంటర్ అవార్డులు అందుకున్నారు. అంతేకాకుండా, 2024లో తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అసోసియేట్ ఫెలో గౌరవాన్ని అందుకున్నారు. విద్యా, శాస్త్రీయ పరిశోధనా రంగాల్లో ఆమె సాధించిన విజయాలకు విశేష ప్రశంసలు అందుకుంటున్నారు

శ్రీ ఆది వరహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రంలో గోపూజ కార్యక్రమం

శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్ రూరల్ : శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము బూరుగడ్డ లో "ప్రతి శుక్రవారం" ఉదయము 10-00 గంటలకు "గోమాతకి" (ఆవుకి) గోపూజ కార్యక్రమం ముడుంబై హరీష్ కుమార్ చార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాళం శ్రీనివాసరావు దంపతులు".శాశ్వత గోపూజకు సహకరించినారు .లిములుగు భాస్కర్ ధర్మపత్ని వీణ దంపతులు వాస్తవ్యులు మంగళగిరి శలమాచార్యులు ధర్మపత్ని దేవకీ దంపతులు గోపూజకు సహకరించారు. ఇట్టి గోపూజ కార్యక్రమం లో ఎంపీ లక్ష్మణరావు ధర్మపత్ని లక్ష్మి శైలజ దంపతులు (కార్యనిర్వహణ అధికారి (గ్రేడ్-1) ఆలయ కార్యానిర్వహణాధికారి నాగేళ్ల శంబీరెడ్డి. ఆలయ చైర్మన్ యరగాని భిక్షం గౌడ్, ఆలయ ధర్మకర్తలు:- యరగాని సతీష్ గౌడ్. ప్రార్థన బోయిన గంగయ్య. గూడెపు నాగలింగం. అద్దంకి సంధ్య నాగేశ్వరావు. పిట్టల గురవయ్య. కాస్తల శంకర్. ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు. మరియు ఈ కార్యక్రమం లో:- మార్కెట్ కమిటీ చైర్మన్ దేశ్ముఖ్ రాధికా అరుణ్ కుమార్ మరియు సీతారాం. వీరబాబు. సత్యనారాయణ. కొత్త కళావతి. ముడుంబై లక్ష్మి.విజయలక్ష్మి అరుణమ్మ. వెంకాయమ్మ. కవిత. సరిత. మరియు ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్, వై రమేష్. వై ఉపేందర్. మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రజా రవాణాకు ఇబ్బందులు లేకుండా రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మేడ్చల్ -మల్కాజ్ గిరి అక్టోబర్ 30 శుభోదయ డైనమిక్ : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం బాలాజీనగర్ డివిజన్‌లోని వసుంధర ఆసుపత్రి వెనుక జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యతకు ఎలాంటి లోటు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా బాలాజీనగర్ నుంచి హబీబ్‌నగర్‌కు అనుసంధానించే రహదారి నిర్మాణ పనులు నిధులు మంజూరైనప్పటికీ నెమ్మదిగా సాగుతుండటంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల పురోగతికి అడ్డంకులుగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి, ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. మంజూరైన రహదారి మార్గాల్లో అక్రమ జోక్యం, మట్టి పోయడం వంటి చర్యలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఎమ్మెల్యే స్పందిస్తూ, రోడ్డు పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేదా రాజీకి తావివ్వరాదని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ చౌదరి, మూసాపేట డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, ఏరియా అధికారి ఆనందరావు, పలువురు స్థానిక నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

EDITOR & PUBLISHER : PARVATHAM PARAMESH, PLACE OF PUBLICATION : 4-68, LAL LAXMI PURAM, KALLURU, MEDARAM NEREDCHARLA RAOD, SURYAPET,TELANGANA - 508218.
PRINTER : LAXMI NARAYANA KARNATI, RATNA GRAPHICS, PRINTING PRESS (NAME & ADDRESS) 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPPOSITE POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013. TGTEL/26/A2416, SHUBODHAYA DYNAMIC VAARTA